# క్రీస్తు వస్తున్నాడు!

## చదువుటకు నియమించినవి #1

I. **తన పరిచర్యకు ముందు క్రీస్తు జీవిత కాలం.**
   A. లూకా తొలిపలుకు, సమర్పణ (లూకా 1:1–4).
   B. యోహాను పరిచయం (యోహాను 1:1–18).
   C. మత్తయి యిచ్చిన యేసు వంశావళి (మత్తయి 1:1–17).
   D. లూకా యిచ్చిన యేసు వంశావళి (లూకా 3:23–38).
   E. స్నానికుడైన యోహాను జన్మను గూర్చి జెకర్యాకు దేవదూత ప్రకటన (లూకా 1:5–25).
   F. యేసు జన్మను గూర్చి మరియకు దేవదూత ప్రకటన (లూకా 1:26–38).
   G. (ప్రభువుకు తల్లి కాబోతున్న) మరియ (స్నానికుడైన యోహానుకు తల్లి కాబోతున్న) ఎలీసబెతును దర్శించడం (లూకా 1:39–56).[1]
   H. స్నానికుడైన యోహాను జననము, తొలి దినాలు (లూకా 1:57–80).

## పరిచయం (లూకా 1:1-4)

సువార్త రచనను పరిచయం చేస్తూ లూకా యిలా అన్నాడు: “నీకు ఉపదేశించిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనునట్లు … నేనును నీపేరట … వాటిని గూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని” (3, 4 వచనాలు).[2] యేసును గూర్చి “ఉన్న సత్యం ఉన్నట్టుగా” ఎరుగుటకు నీకు సహాయపడడమే మన స్టడీ యొక్క ప్రాథమిక ఉద్దేశమైయుంది. ఆయన జన్మను ఎదురు చూచే విషయంలో సువార్త రచనలను పరిచయం చేయడమే మన మొదటి పాఠం – ఉద్దేశం. ఈ పాఠంలోని చర్చనీయాంశం ప్రధానంగా “యేసు వచ్చుటయే!”

## ముందుగా ఉన్న స్థితిని ఒత్తి చెప్పుట (యోహాను 1:1-18)[3]

క్రీస్తు జీవితాన్ని గూర్చి మనం ఆలోచించినప్పుడు, బేత్లెహేములో ఆయన జన్మతో మనం సాధారణంగా ఆరంభిస్తాం. ఆ సంఘటనకు ముందే యేసు ఉన్నట్టు మనం తెలిసికోవాలని యోహాను కోరుతున్నాడు. సృష్టికి ముందు సహితం ఆయన ఉన్నాడు – ఎందుకంటె ఆయన, నిజానికి, దేవుడు:

> ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై

యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను,[4] కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు (యోహాను 1:1–3).

"దేవత్వంలో" ఉన్న ముగ్గురు వ్యక్తులలో ప్రభువైన యేసు ఒకడు (అపో. 17:29; రోమా 1:20; కొలస్సీ. 2:9). మత్తయి 28:19లో: ఆ ముగ్గురు – తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మగా పేరుపొందారు. యేసు దేవుడైయున్నాడనే భావన గ్రహించడానికి అంత సులభమేమీ కాదు. "దేవుడు" అనే పదాన్ని మనం ఉపయోగించినప్పుడు, సాధారణంగా తండ్రియైన దేవుని మనం సూచిస్తాం. ప్రస్తుతానికి, యేసు కుమారుడైన దేవుడనే భావనను నీ మనస్సున ఉంచుకో. మన వరుస క్రమం కొనసాగేకొలది, క్రీస్తు దేవత్వాన్ని గూర్చి యింకా చెప్పబడుతూ ఉంటుంది.

మరల, మనం యేసును గూర్చి ఆలోచించినప్పుడు, ఎల్లప్పుడు ఆయనకు "యేసు" అనే పేరు, "క్రీస్తు" అనే బిరుదు ఉంటుందని మనం భావిస్తాం. మరియ కనబోయే కుమారుని గూర్చి దేవదూత యోసేపునకు వర్తమానం యిచ్చినప్పుడు, "ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు" అని తెలిపాడు (మత్తయి 1:21). "క్రీస్తు" అనే బిరుదుకు సంబంధించి, ("అభిషిక్తుడని"), యేసు పరిశుద్ధాత్మతో దేవునిచే అభిషేకింపబడినవాడు (లూకా 4:18; అపో. 10:38). బాప్తిస్మమందు యిది జరిగింది (మత్తయి 3:13–17). తన భూ నివాస కాలానికి ముందు యేసు పేరు ఏమని ఉండేది?[5]

యేసు లోగోస్ (*logos*[6]) – వాక్యమై ఉండినట్టు యోహాను చెప్పాడు. క్రీస్తు ఈ లోకమునకు అవతరించినప్పుడు, దేవుని వాక్యం రూపుదాల్చినట్టుగా వచ్చాడు. "ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు; తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరచెను" అని యోహాను 1:18లో తెలిపాడు. ఆయన బోధవలన, ఆయన వ్యక్తిత్వం వలన – దేవుని వివరించాడు. "నన్ను చూచిన వాడు తండ్రిని చూచి యున్నాడు" అని ఆయన ఫిలిప్పుకు తెలిపాడు (యోహాను 14:9).

యోహాను పరిచయంలోని 14వ వచనంలో ఎక్కువ ఆలోచనను కలిగించేది: "ఆ వాక్యము శరీరధారియై … మన మధ్య నివసించెను" అనేదే. దీనిని మనం అవతారం అని అంటాం. ("శరీరముతో ఉద్భవించుట" అనే లాటిన్‌నుండి[7]) నరావతారాన్ని గూర్చిన ప్రామాణిక ప్రతిపాదన ఫిలిప్పీ. 2:5–8లో ఉంది.[8] నరావతారంలో ఉన్న మర్మాలన్నీ మనం ఎన్నడూ అర్థం చేసికోలేం. అయితే "ఆ వాక్యము శరీరధారియైన"దన్న గొప్ప నిజాన్ని మనం అంగీకరిస్తాం. హెబ్రీ గ్రంథ లేఖకుడు యిలా అన్నాడు,

కావున ప్రజల పాపములకు పరిహారము కలుగుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకముగల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్ని విషయములలో ఆయన తన సహోదరులవంటివాడు కావలసి వచ్చెను. తాను శోధింపబడి శ్రమపొందెను గనుక శోధింపబడినవారికి సహాయము చేయగలవాడై యున్నాడు (హెబ్రీ. 2:17, 18).

తన పరిచయంలో యోహాను యింకను అధికంగా చెప్పాడు.[9] (1) యేసు వెలుగై ఉన్నాడు (వెలిగింపబడిన మాటయై ఉన్నాడు) (4, 5, 9 మరియు 16–18 వచనాలను

కూడా చూడు).[10] (2) ఈ వెలుగుకు ముందుగా వచ్చినవాడు ఆయనకు సాక్ష్యమిచ్చాడు (6-8, 15 వచనాలు). (3) చీకటియై ఉన్న లోకము వెలుగును తిరస్కరించింది (5, 10, 11). (4) విశ్వాసము, కొత్త జన్మ ద్వారా కొద్దిమంది ఆ వెలుగును అంగీకరించారు[11] (12, 13 వచనాలు). ఏదియేలాగున్నా, ప్రస్తుతానికి, క్రీస్తు పూర్వం ఉన్న వాస్తవాన్ని గురించి మన దృష్టిని కేంద్రీకరించడమే మన ధ్యేయం.[12]

## ప్రవచనాలు నెరవేరాయి

## (మత్తయి 1:1-17; లూకా 3:23-38)

**మత్తయిలోని వంశావళి (మత్తయి 1:1-17)**

మత్తయికి, లూకా, యోహాను సువార్త రచనలకున్నట్టుగా, పద్ధతి ప్రకారమైన తొలి పలుకు లేదు. యూదులు ఎవరికొరకు ఎదురుచూస్తున్నారో ఆ మెస్సీయా యేసేనంటూ మత్తయి నేరుగా నొక్కి పలికాడు. "అబ్రాహాము కుమారుడును, దావీదు కుమారుడునైన యేసుక్రీస్తు వంశావళి" అని అతడు ఆరంభించాడు (1 వ.). "తన సువార్తకు ముఖ చిత్రంగా మత్తయి వంశవృక్షాన్ని ఉంచాడు. ఆ వృక్షము ఇశ్రాయేలు మహా పితరుడైన అబ్రాహామునందును, దాని గొప్ప రాజైన దావీదునందును వేళ్లను పాతుకొని ఉంది" అని కెన్ గైర్ అన్నాడు.[13] పాత నిబంధన ప్రవచనాల ప్రకారము, మెస్సీయా అబ్రాహాము (ఆది. 22:18; గలతీ. 3:16 చూడు) మరియు దావీదు సంతతివాడై ఉండాలి (2 సమూ. 7:16; యోహాను 7:42 చూడు).

ఈ విధంగా మత్తయి వంశ వృక్షాన్ని అబ్రాహాముతో ప్రారంభించి (2 వ.), దావీదు గుండా వెళ్లి (6, 7 వచనాలు) ప్రభువైన యేసు వచ్చేవరకు దాన్ని కొనసాగించాడు (16 వ.). అతని జాబితా మూడు భాగాలుగా విభజింపబడింది. (1) అబ్రాహామునుండి దావీదువరకు, (2) దావీదునుండి చెరవరకు, మరియు (3) చెరనుండి ప్రభువైన యేసు వచ్చేవరకు - ప్రతిదానిలో పద్నాలుగు పేర్లు (17 వ.).[14] దావీదు పేరు మొదటి భాగంలోని పద్నాలుగు పేర్లలో చేర్చబడింది - రెండవ భాగంలోని పద్నాలుగు పేర్లలో కూడా చేర్చబడింది. దేవుని సంకల్పాన్ని నెరవేర్చడంలో దావీదు పాత్రను గుర్తించడానికి గాను దావీదు పేరు రెండు సార్లు ప్రయోగింపబడిందనుకోవచ్చు.

పాత నిబంధనను తెరిచి అందులో పేర్లను చూచేవరకు మత్తయి 1:1-17లోని జాబితా మందకొడిగా కన్పించవచ్చు. ఎఫ్. లగార్డ్ స్మిత్ యిలా అన్నాడు:

> మత్తయిలోని వంశావళి పలు సంతోషకరమైన ఆశ్చర్యాలను కలిగియుంది. యేసు యొక్క తొలి వేళ్లలో అబ్రాహాము దావీదువంటి గుర్తింపదగిన నీతిమంతులు ఉండడం మాత్రమే గాక, చరిత్రలో ప్రత్యేకించి అనీతిమంతులుగా గుర్తింపుపొందిన పలువురు కూడా ఉన్నారు. అందులో దుష్టుడైన మనష్షే అనే రాజు కూడా ఉన్నారు. ఆ కాలమందు వారి సాంఘీక అంతస్థు దృష్ట్యా, యింకా కొంత ఆశ్చర్యం కలిగించేదేమంటే, ఆ

జాబితాలో స్త్రీలు పురుషులు కూడా ఉన్నారు. పైగా కనీసం వారిలో యిద్దరు స్త్రీలు తాము చేసిన పాపములకు పేరు మోసినవారై యున్నారు.[15]

ఆ జాబితాలో చేర్చినవారిలో కొందరు గొప్ప వ్యక్తులు, మరికొందరు అంత గొప్పవారు కారు. యథార్థంగా చెప్పాలంటే మరికొందరు తుచ్ఛమైనవారు. గైర్ గుర్తించినట్టుగా, "రక్షకుని కుటుంబ వృక్షంలో తెగులు తగిలి ఫలింపనివి, వొంగిపోయిన చిదుగులు, విరిగిపోయిన కొమ్మలు వాటి పాళ్లలో అవి ఉన్నాయి."[16] మానవ జాతి బలహీనతలు ఎలాగున్నా, దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చుకొనగలడనడానికి మనకు రుజువు ఎప్పుడైనా కావలసివస్తే (మరియు మొండితనమైనప్పటికి), మత్తయి వంశావళిలో అది మనకు లభిస్తుంది!

**లూకాలోని వంశావళి (లూకా 3:23-38)**

లూకా కూడా వంశావళినిచ్చాడు. అయితే అది రచన ఆరంభంలో కన్పించదు. అది మూడవ అధ్యాయంలో కన్పిస్తుంది. దానికి మత్తయి వంశావళికంటె భిన్నమైన ఉద్దేశం ఉంది. మత్తయిలోని వంశావళి అబ్రాహాముతో ఆరంభమౌతుంది (మత్తయి 1:1, 2). యూదులతో ప్రభువైన యేసుకు ఉన్న బాంధవ్యాన్ని అది చూపుతుంది. లూకా వంశావళి జాబితా ఆదాముతో ముగించుతూ (లూకా 3:38), సర్వ మానవాళితో ప్రభువుకున్న బాంధవ్యాన్ని సూచిస్తుంది.

మత్తయి, లూకాల వంశావళి జాబితాలు చాలా వ్యత్యాసమైనవి. రెండింటిలోను, ప్రభువు అబ్రాహాము, దావీదుల సంతతియైనట్టు సూచిస్తాయి గాని (మత్తయి 1:2; లూకా 3:34; మత్తయి 1:6; లూకా 3:31), ఆ జాబితాల్లోని తక్కిన పేర్లన్నీ ఎక్కువ పాళ్ళు వ్యత్యాసంగా ఉంటాయి.[17]

ఈ వ్యత్యాసాలను గూర్చి పలు విధములైన సలహాలనిచ్చారు. అన్నిటికంటె సరళమైనది, అతి మంచిది - మత్తయి యోసేపు ద్వారా యేసుకు చట్టపరమైన వంశావళి నిచ్చాడు.[18] లూకాయైతే మరియ[19] ద్వారా దేహ సంబంధమైన వంశావళి నిచ్చాడు. ఈ వివరణ ఇసూబియస్ వద్దనుండి క్రైస్తవ రచనల్లో కన్పిస్తునే ఉంది (క్రీ.శ. 260-340).[20] యోసేపు కోణంలోనుండి క్రీస్తు జననం మత్తయి నొక్కి పలికేదానితో (మత్తయి 1:18-25; 2:13-15, 19-23), మరియ కోణంనుండి ఆయన జన్మను లూకా నొక్కి పలకడం సరిగా సరిపోతుంది (లూకా 1:26-56; 2:1-20). [2:19ని గమనించు]. మత్తయి యూదులను నొక్కి పలకడం, లూకా గ్రీకులను నొక్కి పలకడంతో అనుబంధం కలిగి ఉంటుంది.[21]

ఇందులో గల ప్రాథమిక కష్టమేమిటంటే, లూకాలోని వంశావళి జాబితాలో మరియ ప్రస్తావనలేదు.[22] ఏదియెలాగున్నా, ప్రభువైన యేసు నిజానికి యోసేపు కుమారుడు కాడు - అనే విషయం గమనించాలి ("ఆయనను యోసేపు కుమారునిగా ఎంచారు"). యోసేపు ద్వారా లూకా ప్రభువు వంశావళిని యివ్వలేదని అదే సూచిస్తుంది. యోసేపు ద్వారా కాకుంటే, యింకా ఎవరి ద్వారా? దానికి అది చిన్న జవాబు, లూకా ప్రభువు

వంశావళిని మరియ ద్వారా యిస్తున్నాడు. "యేసు హేలీకి[23] మనుమడు వరస" అవుతాడు. "మనుమడిని కుమారుడంటే" తప్పు కానవసరం లేదు అని ఎ. టి. రాబర్ట్సన్ అంటాడు.[24]

ఈ విధంగా, యేసు దావీదుకు చట్టపరమైన సంతతివాడని మత్తయి నొక్కి చెప్తూ ఉండగా, ఆయన దావీదు శరీర సంబంధమైన సంతతివాడైయున్నట్టు లూకా నొక్కి పలుకుతున్నాడు. మత్తయి దావీదు కుమారుడును రాజైన సొలొమోను గుండా జాడ కట్టగా, దావీదు కుమారుడైన నాతాను ద్వారా లూకా వంశావళిని జాడ కట్టాడు (2 సమూ. 5:14). ఈ క్రింద ఉన్న రేఖా చిత్రం రెండు వాక్యాలను ఉదహరిస్తుంది. రెండు జాబితాలలో ఉన్న జెరుబ్బాబెలు, ఒకే వ్యక్తియై ఉండవచ్చు.

సువార్త రచనల్లో యివ్వబడిన రెండు వంశావళులు, 2 సమూయేలు 7:16లోని ప్రవచనం నెరవేర్పుకు రుజువుగా నిలిచాయి. అది నెరవేరలేదనడానికి ఏ సందేహాన్ని మిగల్చలేదు.




*దావీదునుండి ప్రభువు వంశావళి*

## చేసిన వాగ్దానాలు (లూకా 1:5-38)

క్రీస్తు అవతరించిన తోడనే సంభవించిన సంఘటనలను గూర్చి పూర్తి వివరాలు లూకా సువార్త రచనలో ఉన్నాయి. చేసిన వాగ్దానాలకు సంబంధించిన రెండు కథనాలతో లూకా తన పరిచయాన్ని అనుసరించాడు.

### జెకర్యాకు చేసిన వాగ్దానం (5-25 వచనాలు)

యెరూషలేము దేవాలయములో - జెకర్యా అను పేరుగల యాజకునికి తొలి వాగ్దానం అందింది.[25]

యెరూషలేముకు నైరుతి దిశగానున్న కొండసీమలో జెకర్యా జీవించాడు. అతని

భార్యయైన ఎలీసబెతు కూడా అహరోను సంతతినుండి వచ్చిందే.[26] వీరిద్దరు దేవుని దృష్టికి నీతిమంతులైయుండిరి. వారిద్దరి జీవితానికి బాధ కలిగించిదేమిటంటే: వారికి పిల్లలు కలుగకుండానే వృద్ధత్వం వచ్చింది (7 వ.).

యాజకులను ఇరువది నాలుగు భాగాలుగా విభజించారు (1 దినవృ. 24:1–19). జెకర్యా అబియా తరగతిలో ఉన్నాడు (లూకా 1:5; 1 దినవృ. 24:10 చూడు). వారానికి ఒకరి చొప్పున, ఆయా తరగతులవారు దేవాలయ సేవ జరిగిస్తుండేవారు. యాజక మర్యాదచొప్పున, ప్రతివారము చీట్లు వేసేవారు (లూకా 1:9). అతి పరిశుద్ధ స్థలాన్ని మరుగుపరచిన తెర ఎదుటనున్న బలిపీఠం మీద ధూపం వేయడం బహుగా కోరదగిన పనిగా ఉండేది. ఒక సాధారణమైన యాజకుడు రాగలిగినంత సమీపంగా ఉన్న పరిశుద్ధ స్థలమది. జీవితంలో ఒకే ఒక్కసారి వచ్చే ఘనత ఇది.

కథ ఆరంభంకాగా, ఆలయ సేవ చేసే వంతు ఆ వారం జెకర్యాకు వచ్చింది.– ధూపం వేసే భాగ్యం అతనికి దక్కింది. అతడు పరిశుద్ధ స్థలంలోనికి వెళ్లగా, అది ఎంతటి ప్రత్యేకమైన దినము అని అతడు అనుకొంటూ ఉండవచ్చు. తాను ఎదురు చూచిన దానికంటెను అది మరింత ప్రత్యేకమయిందే – ఎందుకంటే గబ్రియేలు[27] అను పేరుగల యెహోవా దూత అతనికి ప్రత్యక్షమయ్యాడు.

తన భార్య గర్భవతియై కుమారుని కనబోతుందని దేవదూత[28] జెకర్యాకు తెలిపాడు (13 వ.).[29] ఈ కుమారుడు యోహాను అని పేరు పెట్టబడినవాడై, "ఏలీయా యొక్క ఆత్మయు శక్తియు గలవాడై" మెస్సీయాకు ముందు నడుచువాడుగా ఉంటాడు (17 వ.[30]). దేవదూత పలుకులు నమ్మశక్యం కానివిగా ఆ యాజకునికి తోచాయి (18, 20 వచనాలు). దానికి గురుతుగాను, అవిశ్వాసానికి శిక్షగాను – జెకర్యా మాటలాడలేనివానిగా అయిపోయాడు (20 వ.).

అతని పరిచర్య ముగించుకొని, జెకర్యా యింటికి తిరిగి వచ్చాడు (23 వ.). దేవదూత తెలిపినట్టే, త్వరలో అతని భార్య గర్భవతి అయ్యింది (24 వ.). మన అందరివలెనే, ఆ యాజకుడు కూడా, "దేవుడు చెప్పిన యే మాటయైనను నిరర్థకము కానేరదని" ఎరుగవలసి వచ్చింది (37 వ.).

**మరియకు వాగ్దానం (26–38 వచనాలు)**

అతి పవిత్రమైన పాలస్తీనా, నగరంలో మొదటి వాగ్దానం జరిగింది; రెండవది, చాలా తృణీకరింపబడిన దానియందు చేయబడింది (యోహాను 1:46).

ఎలీసబెతు దాదాపు ఆరు నెలల గర్భవతిగా నున్నప్పుడు (26, 36 వచనాలు)[31] నజరేతులోని ఒక యువతికి గబ్రియేలు దర్శనమిచ్చాడు. అది గలిలయలో ఒక కుగ్రామం.[32] ఆ యువతి, "యోసేపను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్య" (27 వ.).

"ప్రధానమనే" ఆ కార్యక్రమం – సాధారణంగా తెలిసిన గ్రీకు పదం ప్రధానమని మనకు తెలిసినదానికంటె ఎక్కువ గాఢమైన అర్థాన్ని కలిగి ఉన్నట్టుగా తెలుపుతుంది. యూదుల వివాహాలకు రెండు దశలు ఉంటాయి: మొదటిది, బద్ధుల్ని చేసే ఉత్సవం

(నిశ్చితార్థమని అంటారు) [మత్తయి 1:18]). తదుపరి, కొంత కాలం తరువాత,[33]అసలైన వివాహ కార్యక్రమం. ఇంకను వివాహం జరుగకపోయినను, మొదటి ఉత్సవమే పెండ్లి కుమారుని పెండ్లి కుమార్తెను నిజంగా ఒకటి చేస్తుంది. అధికార పూర్వకంగా వివాహ కార్యక్రమం జరుగకపోయినను, యోసేపు మరియలు చట్టబద్ధంగా బంధింపబడినవారై యున్నారు.[34]

"ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు" అని ఆ దూత మరియకు తెలిపాడు (31 వ.). హెబ్రీ పదమైన "యెహోషువ" గ్రీకు రూపము "యేసు," "యెహోవా రక్షించును" లేక "యెహోవా రక్షణయైయున్నాడు" అన్న అర్థానికి సంక్షిప్త రూపం. అది ఆ దినాల్లో సర్వసాధారణమైన పేరు,[35] మరియ కుమారునికి తగినట్టుగా ఏరి తీసికొనబడింది (మత్తయి 1:21).

జెకర్యావలె కాక, దూత వాగ్దానం చేసినట్టు జరుగుతుందని మరియ విశ్వసించింది (లూకా 1:45). అది ఎలా సంభవిస్తుందనే ప్రశ్న మాత్రం ఆమెకు కలిగింది:

> అందుకు మరియ – నేను పురుషుని ఎరుగనిదాననే[36] యిదేలాగు జరుగునని దూతతో అనగా దూత – పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును (34, 35 వచనాలు.).

కన్యకు పుట్టడం అనే బైబిలు సిద్ధాంతం మన జ్ఞానానికి అతీతంగా ఉంటుంది. అయితే దాన్ని మనం విశ్వాసంవల్ల అంగీకరిస్తాం. కన్యకు జన్మించడం ఎవరు నమ్మినా నమ్మకపోయినా అది అంత ప్రాముఖ్యమైనది కాదని కొందరు ఉపదేశిస్తారు. ఈ సిద్ధాంతం మన విశ్వాసానికి ఎందుకు ముఖ్యమైనదో కొన్ని కారణాలను జాన్ ఫ్రాంక్లిన్ కార్టర్ పేర్కొన్నాడు:[37]

(1) కన్యకు జన్మించిన సందేశాన్ని క్రొత్త నిబంధన ఉపదేశిస్తున్నందున, కన్య గర్భాన జన్మించడాన్ని నిరాకరించడం, లేఖనాలు దైవప్రేరేపితమైనవన్న సత్యాన్ని నిరాకరించడమే ఔతుంది.

(2) "దేవుడు శరీరధారి అవ్వడం" అనేదానిలో కన్య గర్భమందలి జన్మ తప్పనిసరి అవడంవలన, కన్యకు జన్మించాడన్న దాన్ని కాదంటే యేసు దైవత్వానికి లోపం కలుగుతుంది.

(3) యేసు దేవుడు అనేదానితో కన్యకు జన్మించడం ముడివేయబడినందున, కన్యకు జన్మించుటను కాదంటే శక్తి వంతమైన యేసు మరణమును కాదన్నట్టే. ఒక మర్త్యుని మరణం మర్త్యులందరి పాపములను ఎలా తీసివేయగలదు?

(4) యేసు కన్యకు జన్మించలేదంటే పునరుత్థానంతో సహా తక్కిన అద్భుతాలన్నింటిని కాదన్నట్టే ఔతుంది. అపనమ్మకం కన్య గర్భమను కాదనుటకు మూలమును, ఫలమునై ఉంది.

## స్తుతి చెల్లింపబడింది (లూకా 1:39-56)[38]

మరియ బంధువైన ఎలీసబెతును దేవుడు దర్శించినట్టును, ఆమె గర్భవతియై

ఉన్నట్టును గబ్రియేలు ప్రస్తావించాడు. దూత దర్శనమిచ్చిన కొద్ది కాలానికి, మరియ దక్షిణపు దిశగా డెబ్బై లేక ఎనభై మైళ్లు పయనించి, జెకర్యా ఎలీసబెతులు నివసించే చోటికి చేరుకుంది (39, 40 వచనాలు). తనకు ఏమి జరుగుతుందో గ్రహించి అభినందించగల తన బంధువు ఆమె అని మరియ తలంచింది కాబోలు.

**ఎలీసబెతు మరియను పొగడింది (1:41-45)**

ఒక ముసలిది మరియొక పసిది - వారిద్దరు దేవుని కరుణాహస్తంచేత తాకబడినవారు - వారిద్దరి కలయిక ఎలాంటిదో! ఎలీసబెతు మరియను చూచినప్పుడు, మరియను పొగడుటకు ప్రేరేపించినది: "అంతట ఎలీసబెతు పరిశుద్ధాత్మతో నిండుకొనినదై బిగ్గరగా యిట్లనెను - 'స్త్రీలలో నీవు ఆశీర్వదింపబడినదానవు నీ గర్భఫలమును ఆశీర్వదింపబడును' "(42 వ.).

**మరియ దేవుని స్తుతించింది (1:46-56)**

దేవుని స్తుతించుటతో మరియ ఉత్తరమిచ్చింది -గతంలో దేవుడు చేసిన గొప్ప కార్యాలను గూర్చి ఆమె మాట్లాడింది. భవిష్యత్తులో దేవుడు జరుపు గొప్ప కార్యాలను ఆమె ఎదురుచూచింది.[39]

మరియ యూదయలో మూడు నెలలు గడిపింది. ఎలీసబెతు గర్భవతిగానుండిన ఆకరి దినాల వరకు. తరువాత ఆమె నజరేతుకు తిరిగి వెళ్లింది.[40]

## ఒక ప్రవక్తను నియమించారు
## (లూకా 1:57-80)

**యోహాను జననం (57-79 వచనాలు)**

జెకర్యా ఎలీసబెతుల శిశువు జన్మించినప్పుడు, వారితో కలిసి సంతోషించడానికి బంధు జనులును, పొరుగువారును కూడి వచ్చారు.

యూదుల ధర్మశాస్త్రాన్ని బట్టి మగ శిశువు ఎనిమిదవ దినాన సున్నతి చేయబడవలసి యుంది (లేవీయ. 12:3). శిశువు సున్నతి సందర్భంలోని వేడుకలో, "జెకర్యా" అని తన తండ్రి పేరును బట్టి ఆ శిశువుకు ఒక పేరు పెట్టాలని సూచించారు.[41] అయితే ఎలీసబెతు దానికి సమ్మతించుటలేదు "అలాగు వద్దు; అతనికి యోహానను పేరు పెట్టవలెనని చెప్పెను" (60 వ.). వారు జెకర్యాను సంప్రదించారు. అతడు ఎలీసబెతు కోరిన పేరునే సూచించాడు. "వెంటనే అతని నోరు తెరువబడి, నాలుక సడలి, అతడు దేవుని స్తుతించుచు మాటలాడసాగెను" (64 వ.).

దైవ ప్రేరేపితమైన ఆ ముసలి యాజకుని పలుకులు 68నుండి 79 వచనాలలో యివ్వబడ్డాయి. 68నుండి 75 వచనాలవరకు తన ప్రజలకు దేవుడు చేసిన వాగ్దానాల

విషయమై ఆయనను స్తుతించడానికిని, 76నుండి 79వరకు అతని కుమారుని వర్ణించడానికిని ఉపయోగించబడ్డాయి. శిశువుగానున్న ఆ చిన్న యోహానుతో అతడిలా అన్నాడు: "మరియు ఓ శిశువా, నీవు సర్వోన్నతుని ప్రవక్తవనబడుదువు ... ఆయన మార్గములను సిద్ధపరచుటకై నీవు ప్రభువునకు ముందుగా నడుతువు" (76 వ.). దేవదూతవలె, జెకర్యా సయితం, మెస్సీయాకు మార్గం సిద్ధపరచవచ్చు. వానిని గూర్చి ప్రవక్తయైన మలాకీనుండి ఎత్తి పలికాడు.

**యోహాను ఆరంభ జీవితం (80 వ.)[42]**

యోహాను జీవితంలోని ముప్పది సంవత్సరాల రూప చిత్రమంతా 80వ వచనం సంక్షిప్తంగా వర్ణిస్తుంది: "శిశువు ఎదిగి, ఆత్మయందు బలముపొంది, ఇశ్రాయేలునకు ప్రత్యక్షమగు దినమువరకు అరణ్యములోనుండెను." మృత సముద్రానికి పశ్చిమంగా అరణ్యమనేది యూదయ ప్రాంతానికి అంటి అంటనట్టుంది.

## ముగింపు

దూతలు మానవ మాత్రులకు దర్శనమిచ్చారు. మాట్లాడడానికి ప్రజలు దేవుని ఆత్మచే ప్రేరేపింపబడ్డారు. నాల్గువందల సంవత్సరాలుగా ఉండిన నిశ్శబ్దకాలం[43] అంతరించింది. "కాలము పరిపూర్ణమయ్యింది" (గలతీ. 4:4). క్రీస్తు అవతరించనున్నాడు!

మెస్సీయా జన్మకొరకు కనిపెడుతున్నవారి ఉత్సాహాన్ని చూడు. క్రీస్తు అవతరిస్తున్నాడన్న వార్త విషయమై వారు ఆనందించారు. "ఆయన వచ్చి – ఆయన సజీవుడైయున్నాడు" అని నీవు అన్నప్పుడు, నీకు అలాటి ఉత్సాహమే ఉందా? ఈ కథ తెలిసినదే అయినందున ఈ సందేశాన్ని నీ మనస్సుపై కళాకాంతిలేనిదిగా ఉండనీయకు.

మన తరువాత పాఠం ప్రభువైన యేసు జననంపై కేంద్రీకృతమై ఉంటుంది.

---

సూచనలు

[1]యోసేపుకు దేవదూత ప్రకటన (మత్తయి 1:18–25) మరియ సందర్శనం, యోహాను జననానికి మధ్య పెట్టవచ్చు. లూకా 1లో యివ్వబడిన కథనం ప్రకారం కొనసాగడంలో కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. మత్తయి 1:18తో తరువాత పొందిక భాగాన్ని ప్రారంభిద్దాం. [2]లూకా 1:1–4పై సంక్షిప్తంగా విషయాలు చెప్పబడ్డాయి. [3]తన వ్యత్యాసమైన పరిచయాన్ని గూర్చి యోహాను కారణాలు చర్చించబడ్డాయి. [4]క్రీస్తు సృష్టి నిర్మాణకుడు అనే విషయాన్ని గూర్చి – యోహాను 1:10; 1 కొరింథీ. 8:6; కొలస్సీ. 1:16, 17; హెబ్రీ. 1:2. [5]పాత నిబంధనలో తరచుగా ప్రస్తావించబడిన "యెహోవా దూతయే" యేసు అని కొందరు భావిస్తారు (ఆది. 16:7). ఎల్లప్పుడు ఆ పేరున ప్రత్యక్షమయ్యింది ఒకే దూతయో కాదో తెలియకుంది. అది అలా జరిగియున్నా, మానవాతీతమైన ఆ వ్యక్తి "దేవత్వంలోని" రెండో వ్యక్తియే అనడానికి స్పష్టమైన రుజువు ఏదియు లేదు. [6]యోహాను 1:1, 14లో *Logos* అనే పదం "వాక్యము"గా తర్జుమా చేయబడింది. " logic" అనే మాట దానిలోనుండి వచ్చిందే. "Bio*logy*" వంటి పదాల్లో కన్పించేదానిలో కూడా ఆ పద ప్రయోగం యిమిడియుంది. ప్రభువైన యేసును సూచించడానికే అపొస్తలుడైన యోహాను యింకను యితర రచనలలో సహితం ఈ పదాన్ని వినియోగించాడు

(1 యోహాను 1:1; ప్రకటన 1:2; 19:13లను చూడు). క్రీస్తును సూచించడానికి ఈ పదాన్ని ఉపయోగించిన క్రొత్త నిబంధన లేఖకుడు యితడే. [7]"శరీర సంబంధమైన" (రోమా 7:14). [8]"ఈ మనస్సు మీరును కలిగియుండుడి" (ఫిలిప్పీ. 2:5). [9]యోహాను 1:1–18పై ఎక్కువ సమాచారానికి, "వాక్యము శరీరధారియై" అనే దాన్ని చార్లస్ హడ్జ్ వారి "మీరు విశ్వసించునట్టు" అనే ఆంగ్ల సంచికను చూడు. [10]యోహాను 3:19–21 కూడా చూడు.

[11]యోహాను 3లో ఆత్మ సంబంధమైన జన్మ అనే భావన వివరించబడింది. [12]యోహాను 1:1–18పై సుదీర్ఘ చర్చకొరకు "యోహాను: విశ్వాసపు యాత్ర" అనే ట్రూత్ ఫర్ టుడే సంచికను చూడు. [13]Ken Gire, *Moments with the Savior* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1998), 18. [14]మత్తయి జాబితాను పాత నిబంధనతో పోల్చి చూస్తే కొన్ని పేర్లు వదలిపెట్టబడినట్టున్నాయ్. ఉదాహరణకు, మత్తయి 1:8లో, "యెహోరాము ఉజ్జియాను కనెను" అని ఉంది. అయితే వాస్తవానికి ఉజ్జియా యెహోరాముకు ముది మనుమడు (2 రాజులు 8:25; 13:1; 14:1, 21లను చూడు). ఈ ప్రత్యేకమైన వ్యక్తులు ఎందుకు ప్రస్తావించబడలేదో తెలియ లేదు. వారు దుష్టులే, అయినా ప్రస్తావించబడిన రాజులు సయితం అలాటి దుష్టులే. రెండు వాస్తవాలను గుర్తుంచుకో: (1) వంశావళిని చూపించడానికే పేర్లు ప్రస్తావించబడ్డాయి, కాని, వంశావళిలోని ప్రతి ఒక్కని పేరు ప్రస్తావించడం ముఖ్యం కాదు. (2) "సుందరమైన" జాబితాలు యూదులకు యిష్టం. [15]F. LaGard Smith, *The Narrated Bible in Chronological Order* (Eugene, Oreg.: Harvest House Publishers, 1984), 1353. [16]Gire, 19. [17]ఇందులో ఒక మినహాయింపు జెరుబ్బాబెలు కావచ్చు (మత్తయి 1:12; లూకా 3:27). రెండు జాబితాల్లో ఉన్న జెరుబ్బాబెలు ఒకడేనని కొందరు నమ్మకపోవచ్చు. [18]యోసేపుకు ప్రభువైన యేసు చట్టబద్ధమైన కుమారుడే గాని శరీర సంబంధమైన కుమారుడు కాడు, యేసుకు తండ్రి దేవుడు మాత్రమే. [19]ఈ రెండు వంశావళులు మరొక విధంగా చూస్తే – ఒకటి చట్టబద్ధమైనది – రెండవది రాజరికమైనది. [20]*Ecclesiastical History* 1.7.

[21]మత్తయి, లూకా రచనలు ఒత్తి పలికిన చర్చను చూడు. [22]నియమం ప్రకారం యూదులు స్త్రీలను వంశావళిలో చేర్చరు అనేది కారణం కావచ్చు. తాత్కాలికంగా స్త్రీలు ప్రస్తావించబడవచ్చు (మత్తయి 1:3, 5), కాని వంశ క్రమం పురుషుల ద్వారానే. బాధ్యులు, బద్ధులు – వారే. [23]కొన్ని తర్జుమాలలో "ఏలి" అని ఉంది, మరి కొన్నింటిలో "హేలీ" అని ఉంది. [24]A. T. Robertson, *A Harmony of the Gospels for Students of the Life of Christ* (New York: Harper & Row, 1950), 261. "కుమారుడు" అంటే సంతతివాడు కావచ్చు (మత్తయి 1:1 చూడు). బైబిల్లో సాధ్యమయ్యే మరి ఒక అర్థము – "అల్లుడు" ఏలీకి మరియ ఒకే ఒక కుమార్తెయని, అందువలన అల్లుడు కుమారుడిలా వారసుడయ్యాడని కొందరు ఊహించారు (సంఖ్యా. 27:1–11; 36:1–13 చూడు). [25]ఎక్కువ వివరాలకు "ఈ బాలుడు ఎలాటివాడో" *Resources* (December 1981, May 1982, ఆంగ్ల సంచికను చూడు): 11–16. [26]ఒకడు యాజకుడై ఉండాలంటే, మోషే నియమం ప్రకారం, మొదటి ప్రధాన యాజకుడైన అహరోను సంతతివాడైయుండాలి (నిర్గమ. 28:1). [27]బైబిల్లో యిద్దరు దూతలే పేర్లతో పిలువబడ్డారు: గబ్రియేలు (లూకా 1:19, 26; దానియేలు 8:16; 9:12) మరియు మిఖాయేలు (యూదా 9; ప్రకటన 12:7; దానియేలు 10:13, 21; 12:1). [28]"దూత" అనే పదానికి "వర్తమానికుడని" అర్థం. [29]గబ్రియేలు యొక్క ప్రకటనలో, యోహాను "ద్రాక్షారసమైనను మద్యమైనను త్రాగక" ఉంటాడని సూచింపబడింది (లూకా 1:15). సంఖ్యా. 6:2, 3లతో దీన్ని పోల్చి చూడు. పుట్టినది మొదలుకొని యోహాను నాజరు చేయబడినవాడైయుంటాడు. పుట్టినది నాజరు చేయబడిన యితరులు సంసోను (న్యాయాధి. 13:3–7) మరియు సమూయేలు (1 సమూ. 1:11). [30]మలాకీ 4:5, 6నుండి గబ్రియేలు – ముందుగా వచ్చువాని గూర్చిన ప్రవచనాన్ని కోట్ చేశాడు.

[31]గబ్రియేలు ప్రకటన అనంతరం తొందరలోనే మరియ గర్భవతియై ఉంటుందని ఊహించితే, యోహాను ప్రభువుకంటె ఆరు మాసాలు పెద్దవాడై ఉండవచ్చు. [32]మొదటి శతాబ్దపు యూదుల చరిత్రకారుడైన జోసీఫస్ గలిలయలోని 204 పట్టణాలను పల్లెలను ప్రస్తావించాడు కాని నజరేతును అతడు సూచించలేదు. (J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* [Cincinnati: Standard Publishing Co., 1914], 14). టాల్మడ్ అరవైమూడు గలిలయ పురాలను పేర్కొన్నా, నజరేతును సూచించలేదు. [33]నియమం ప్రకారం ప్రధానం జరిగిన సంవత్సరానికి వివాహం జరుగుతుంది. [34]ద్వితీయో. 22:23, 24 చదువు. మరియ గర్భవతి అని ఎరిగిన తరువాత యోసేపుకున్న సమస్యను యిది వివరిస్తుంది (మత్తయి 1:18, 19). [35]అపొ. 13:6ను చదువు. ("బర్ యేసు" అంటే "యేసు కుమారుడని" అర్థం). "యేసు" అనేది కొన్ని నాగరికతలలో సాధారణమైన పేరుగానే ఉంది. [36]కన్యకు సాధారణమైన గ్రీకు పదం (parthenos) లూకా 1:27లో ఉపయోగింపబడింది. 34వ వచనంలో, "నేను పురుషుని ఎరుగని దాననే" అంటూ మరియ దానికి అర్థం చెప్పింది. [37]The reasons that follow

are adapted from John Franklin Carter, *A Layman's Harmony of the Gospels* (Nashville: Broadman Press, 1961), 41-42. [38]"దేవుడు మరియను ఎందుకు ఎన్నుకున్నాడు?" అనేదానిలో వివరాలను చూడు. [39]మరియ మాటలు మహత్తరమైనవని లాటిన్‌లో కొన్ని సార్లు పిలువబడతాయి. [40]యోహాను జన్మకు కొంచెం ముందుగా మరియ అక్కడనుండి వెళ్లిపోయినట్టుంది. ఎలీసబెతు బంధువులు వచ్చినప్పుడు, తన గర్భం గూర్చిన ప్రశ్నలకు జవాబు చెప్పడానికి యిష్టంలేక ఆమె యిలా చేసియుండవచ్చు (ఎలీసబెతు బంధువులు మరియకు కూడా బంధువులౌతారు).

[41]సున్నతి సమయంలో ఆ కాలపు బాలురకు పేరు పెట్టడం వాడుకగా ఉండేది (లూకా 2:21). [42]యోహాను ఆరంభ దినాలను గూర్చిన కొన్ని ఆలోచనలు – "యేసు బాప్తిస్మం పొందిన దినం" అనేదానిలో చూడు. ట్రూత్ ఫర్ టుడే (ఫిబ్రవరి 1997): 16–21. [43]"క్రీస్తు అవతరించిన లోకం" అనే పాఠాన్ని చూడు.